


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 265 | బుధవారం 22- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## బాంబినో వివాదం

### కూతుళ్లపై కేసు నమోదు




## ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము




- దేశానికే ఆదర్శంగా తెలంగాణ పోలీసుశాఖ
- మహిళా ఐపీఎస్ అధికారుల సత్తా
- పోలీసుల త్యాగమే ప్రజల భద్రతకు మూలం
- అమరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్య
- పోలీస్ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ఠ పెరుగుతుంది

- పోలీస్ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ఠ పెరుగుతుంది

**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ పోలీసుశాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మంగళవారం హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే అని చెప్పారు. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందని అన్నారు. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, VIP రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారని వెల్లడించారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తుచేశారు. అందుకే మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

## ఏపీ పోలీసులంటే ఒక బ్రాండ్..

### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరి 6వ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటున్నానని సీఎం తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ ఏడాది విధినిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారని,. వారికి ఘన నివాళులు అర్పించారు.

## రియాజ్ ఎన్ కౌంటర్ లో ట్విస్ట్..

### హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన నిజామాబాద్ జిల్లా సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. గత అర్ధరాత్రి 2 గంటల వరకు పోస్ట్ మార్టం పూర్తయ్యాక మృతదేహాన్ని ఇవాళ తెల్లవారు జామున బంధువులకు అప్పగించారు. మృతదేహం అందగానే వెంటనే బంధువులు అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా ఈ నెల 17న వాహనాల దొంగతనం కేసులో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా తరిగబడిన రియాజ్.. సీసీఎస్ పోలీస్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేశాడు.

## రాష్ట్రంలో మరోసారి వానలు..

### రానున్న నాలుగు రోజుల్లో ఈ జిల్లాల్లో భారీ వర్షం



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రాన్ని మరోసారి వరణుడు పలుకరించనున్నాడు. రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని కొన్నిచోట్ల తేకపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## జపాన్ ప్రధానిగా తొలి మహిళ



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైంది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు. కాగా పార్టీలో అంతర్గత గొడవల కారణంగా జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పార్లమెంట్ సభలో సభ్యులు సనై తకైచిని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల జపాన్ లో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీని సాధించలేకపోయింది. దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోగా... ఇషిబాపై ఒత్తిడి పెరిగి ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

## సీఎం రేవంత్ ఇంటికి కొండా దంపతులు..!

### ఇక అంతా సెట్ అయినట్టేనా..?



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ దంపతులు కలిశారు. వారితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లారు. ఇటీవల మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి టార్గెట్ చేశారంటూ ఆమె తనయ సుస్మిత సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా సీఎంను కొండా దంపతులు కలుకవడం ఇక అన్ని వివాదాలు సద్దుమణిగినట్టేనని ప్రచారం జరుగుతున్నది. కొండా దంపతులతో పాటు భట్టి విక్రమార్క, మహేశ్ గౌడ్ కలిసి జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటికి చేరుకొని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ తొలగింపు, ఆయన కోసం పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లడం.. ఆ తర్వాత జరిగిన పరిణామాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ పార్టీలో వివాదాలు లేకుండా చూడాలని కోరినట్లు సమాచారం.

## నిద్రమత్తులో డ్రైవర్ల నిర్లక్ష్యం..

### వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల్లో ఆందోళన



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో తీవ్ర భయం నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిద్రమత్తులో డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలను పోయే ప్రమాదంగా మారింది. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 4.30 గంటల సమయంలో గ్రానైట్ లారీ వరంగల్ నుంచి ఖమ్మం దిశగా వెళ్తున్న ఈ క్రమంలో తొర్రూరు బస్టాండ్ దగ్గర సెంటర్ డివైడర్ను ఢీ కొట్టింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ లకు తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్టు తెలిపారు.

## చికెన్ బిర్యానీ

### తెచ్చారని చంపేశాడు!



## ఇష్టం ఉన్నా లేకున్నా ఫాలో కావాల్సిందే

### ఎమ్మెల్యే కోమటిరెడ్డికి మంత్రి జూపల్లి కౌంటర్!




**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** మద్యం విక్రయాలపై మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పెట్టిన షరతులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తున్నది. ఎవరి ఇష్టం ఉన్నట్లు వారు సొంతంగా రూల్స్ పెడితే కుదరదని, రాష్ట్రం మొత్తం ఒకే పాలసీ ఉంటుందని క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. తన నియోజకవర్గంలో లిక్కర్ షాపులు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే విక్రయించాలని, పర్మిట్స్ రూమ్స్‌కు అనుమతి లేదని రాజగోపాల్ రెడ్డి ఇటీవల కండీషన్లు పెట్టారు. దీంతో కొందరు వ్యాపారులు స్థానికంగా ఉన్న షాపులకు టెండర్లు వేసేందుకు వెనుకంజ వేశారు. విషయం గ్రహించిన ఎక్సైజ్ అధికారులు మునుగోడులో నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వంలోని కీలక నేతలకు సమాచారం ఇచ్చారు. సదరు వ్యాపారుల అభ్యంతరాలను పూర్తిగా విన్న నేతలు 'స్టేట్ మొత్తం ఒకటే రూల్స్ ఉంటయ్. ఇష్టం ఉన్నట్లు సొంత పాలసీలు పెడితే నడవవ్. అనవసరంగా భయపడొద్దు. షాపులకు దరఖాస్తు చేసుకోండి. డ్రా లో వచ్చిన వ్యక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తాం'.. అంటూ వారికి భరోసా ఇచ్చినట్టు తెలిసింది.

## 'కోపం కేసీఆర్‌పై పెంచుకోండి.. ప్రజల మీద కాదు'

### సీఎం రేవంత్‌కు హరీష్ రావు సూచన



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** శేరిలంగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖాన ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. కేసీఆర్ పాలనలో బస్తీ దవాఖానలు అద్భుతంగా పనిచేశాయి. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి. చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు.

# చికెన్ బిర్యానీ తెచ్చారని చంపేశాడు!



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** జార్ఖండ్ రాజధాని రాంచీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. రాంచీ లో విజయ్ కుమార్ నాగ్ అనే వ్యక్తి రెస్టారెంట్ నడుపుతున్నారు. అభిషేక్ సింగ్ అనే వ్యక్తి రెస్టారెంట్‌కు వచ్చారు. వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశారు. సరిగా గుర్తుంచుకోని రెస్టారెంట్ స్టాఫ్ నాన్-వెజ్ తెచ్చారు. దీంతో తీవ్ర కోపొద్రిక్తుడైన అభిషేక్ సింగ్.. స్టాఫ్‌పై అరిచాడు. దీంతో మాటామాటా పెరిగింది. అనంతరం అక్కడినుంచి వెళ్లిపోయిన అభిషేక్.. కాసేపు అయ్యాక కొందరిని వెంటేసుకొచ్చి గొడవకి దిగారు. తాను వెజ్ బిర్యానీ అడిగితే.. చికెన్ బిర్యానీ ఎలా ఇచ్చావని గొడవ పడ్డారు. ఈ గొడవ పెద్దది కావడంతో.. తుపాకీతో విజయ్ నాగ్‌ను అభిషేక్ కాల్చి చంపాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. సినిమా స్థాయిలో ఛేజ్ చేసి అభిషేక్‌ని పట్టుకున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. ఈ దారుణ ఘటనపై స్థానికులు, వ్యాపార వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిద్రమత్తులో డ్రైవర్ల నిర్లక్ష్యం..

## వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల్లో ఆందోళన

**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో తీవ్ర భయం నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిద్రమత్తులో డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలను పోయే ప్రమాదంగా మారింది. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 4.30 గంటల సమయంలో గ్రానైట్ లారీ వరంగల్ నుంచి ఖమ్మం దిశగా వెళ్తున్న ఈ క్రమంలో తొర్రూరు బస్టాండ్ దగ్గర సెంటర్ డివైడర్ను ఢీ కొట్టింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ లకు తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. లారీ పై ఉన్న గ్రానైట్ బండలు రోడ్డుపై పడడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజుల్లో వరుసగా లారీలు అదుపుతప్పి రహదారిపై బోల్తా పడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదాలు తృటిలో తప్పించుకున్నప్పటికీ, ప్రతిసారీ ప్రజలు ఉత్కంఠతో గడపాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో వేగంగా ప్రయాణించే లారీ డ్రైవర్లు అలసటతో, నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నిద్రమత్తే ప్రమాదాలకు మూలం" అంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తూ, రాత్రి వేళల్లో భారీ వాహనాల నియంత్రణపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రైవర్లకు రాత్రి డ్రైవింగ్‌పై ప్రత్యేక నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి రాత్రి లారీలు అదుపుతప్పి రోడ్డు మధ్యలో బోల్తా పడటం సాధారణమైందని, తక్షణమే రవాణా శాఖ, పోలీసులు సంయుక్త చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ఈ నిర్లక్ష్యాన్ని అరికట్టాలని, నిద్రమత్తులో డ్రైవింగ్ ప్రాణాంతకమవుతుందని, డ్రైవర్లకు రాత్రి డ్రైవింగ్‌పై శిక్షణ, నిబంధనలు తప్పనిసరి అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# జపాన్ ప్రధానిగా తొలి మహిళ

**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** జపాన్ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. జపాన్ ప్రధానిగా తొలిసారి ఓ మహిళ ఎన్నికైంది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు సనే తకైచి ఎన్నికయ్యారు. కాగా పార్టీలో అంతర్గత గొడవల కారణంగా జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పార్లమెంట్ సభలో సభ్యులు సనై తకైచిని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల జపాన్ లో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీని సాధించలేకపోయింది.

దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోగా... ఇషిబాపై ఒత్తిడి పెరిగి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి మరీ... తకైచి విజయం సాధించింది. అలాగే నేడు పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ, జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన రికార్డుసాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి తొలిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. కాగా... జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్–జపాన్‌ల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు మోడీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి వానలు..

**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రాన్ని మరోసారి వరణుడు పలుకరించనున్నాడు. రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని కొన్నిచోట్ల తేకపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక గురు, శుక్రవారాల్లో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, ములుగు, హనుకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. హైదరాబాద్‌లో కూడా వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# సీఎం రేవంత్ ఇంటికి కొండా దంపతులు..!

## ఇక అంతా సెట్ అయినట్టేనా..?



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ దంపతులు కలిశారు. వారితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లారు. ఇటీవల మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి టార్గెట్ చేశారంటూ ఆమె తనయ సుస్మిత సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా సీఎంను కొండా దంపతులు కలుకవడం ఇక అన్ని వివాదాలు సద్దుమణిగినట్టేనని ప్రచారం జరుగుతున్నది. కొండా దంపతులతో పాటు భట్టి విక్రమార్క, మహేశ్ గౌడ్ కలిసి జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటికి చేరుకొని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ తొలగింపు, ఆయన కోసం పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లడం.. ఆ తర్వాత జరిగిన పరిణామాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ పార్టీలో వివాదాలు లేకుండా చూడాలని కోరినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా.. ఇటీవల మంత్రి కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లిన విషయం తెలిసిందే. కొండా సురేఖ వద్ద ఓఎస్‌డీగా పని చేసిన సుమంత్‌ను అరెస్టు చేసేందుకు వెళ్లడం వివాదాస్పదమైన విషజ్ఞం తెలిసిందే. ఎలాంటి నోటీసులు లేకుండా మంత్రి ఇంటికి వస్తారని ప్రశ్నిస్తూ.. సుస్మిత పోలీసులను అడ్డుకున్నారు. ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలో సీఎం రేవంత్ మనిషి రోహిన్‌రెడ్డి గన్‌తో వచ్చారని.. ఈ వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ మంత్రి అయిన కొండా సురేఖను సీఎం, మంత్రి పొంగులేటి, వేం నరేందర్‌రెడ్డి టార్గెట్ చేశారంటూ సుస్మిత సంచలన ఆరోపణలు చేశారు. తాము ఎవరినీ బెదిరించలేదని ఆమె స్పష్టం చేశారు. ఆ తర్వాత ఈ వ్యవహారాన్ని మంత్రి కొండా సురేఖ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో జూబ్లీహిల్స్ ఎన్నికలతో పాటు స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి వివాదాల జోలికి వెళ్లకూడదని పార్టీ పెద్దలు సూచించినట్లు సమాచారం.

# ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ పోలీసుశాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మంగళవారం హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే అని చెప్పారు. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందని అన్నారు. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, VIP రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారని వెల్లడించారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తుచేశారు. అందుకే మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# 'కోపం కేసీఆర్‌పై పెంచుకోండి.. ప్రజల మీద కాదు'

## సీఎం రేవంత్‌కు హరీష్ రావు సూచన



మొబైల్ పేజీ ఈరోజు

కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.. 40 రకాల మందులు సప్లై లేదు. పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు.. కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు. టెస్టులలో బీ12 డీ3 టెస్టులకు రీ ఏజెంట్లు సప్లై లేకపోవడం వల్ల అన్ని రకాల టెస్టులు జరగడం లేదు. బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది. హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి. కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారు.

జూబ్లీహిల్స్ ప్రజలు హైదరాబాద్ ప్రజలు గమనించాలి. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటేస్తే బస్తీ దవాఖానలలో మందులు లేకున్నా, డాక్టర్లు లేకున్నా, వైద్య పరీక్షలు లేకున్నా వారికే ఓటు వేసి గెలిపిస్తే నిర్లక్ష్యం చేస్తారు.. ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తిచూపాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలి. జూబ్లీహిల్స్‌లో ఉండే మీ బంధుమిత్రులకు కాంగ్రెస్ నిర్లక్ష్యం గురించి చెప్పండి అని హరీష్ రావు ఓటర్లకు పిలుపునిచ్చారు.

# బాంబినో వివాదం... కూతుళ్లపై కేసు నమోదు

**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** బాంబినో షేర్ల వివాదంలో కీలక మార్పు చోటు చేసుకుంది. బాంబినో కంపెనీ షేర్లను అక్రమంగా వారి పేరిట బదిలీ చేసుకున్నారని ఆ కంపెనీ వ్యవస్థాపకుడు మ్యాడం కిషన్‌రావు కూతుళ్లపై కేసు నమోదు అయింది. అయితే ఈ కేసు పెట్టింది స్వయంగా ఆయన మనవడే కావడం గమనార్హం. అసలు ఏం జరిగిందంటే... 1972లో కిషన్‌రావు రేవతి టొబాకో కంపెనీ స్థాపించారు. అనంతరం 1982లో కిషన్‌రావు బాంబినో కంపెనీ సైతం స్థాపించారు. అయితే రేవతి కంపెనీలో కిషన్‌రావు వాటా 98.23% ఉండగా.. మిగిలిన 1.77% వాటా ఆయన భార్య సుగంధబాయి పేరు మీద ఉన్నాయి. రేవతి కంపెనీకి యాచారం మండలంలో 184 ఎకరాల భూమి ఉండగా.. ప్రస్తుతం దీని విలువ రూ.120 కోట్లు.

2021లో కిషన్‌రావు రావు మరణించగా... ఆయన వీలునామాకి విరుద్ధంగా... ఆయన నలుగురు కూతుళ్లు కిషన్‌రావు పేరు మీద షేర్లను 24.55% చొప్పున బదిలీ చేసుకున్నారు. అయితే వీలునామాకు విరుద్ధంగా తాత గారి షేర్లను వారి పేరు మీదికి బదిలీ చేసుకున్నారని, అలాగే కంపెనీ పేరు మీద ఉన్న 184 ఎకరాల భూమి పంపిణీ వాటాలపై కిషన్‌రావు మనవడు కార్తికేయ హైదరాబాద్ సీసీఎస్ లో ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదు ఆధారంగా కిషన్‌రావు నలుగురు కుమార్తెలు అనూరాధ, శ్రీదేవి, ఆనందదేవి, తుల్జాభవానిలపై కేసు నమోదు చేసారు పోలీసులు. త్వరలోనే వారికి నోటీసులు పంపుతామని మీడియాకు వెల్లడించారు.

# రియాజ్ ఎన్ కౌంటర్ లో ట్విస్ట్..

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్



**న్యూస్ డెస్క్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన నిజామాబాద్ జిల్లా సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. గత అర్ధరాత్రి 2 గంటల వరకు పోస్ట్ మార్టం పూర్తయ్యాక మృతదేహాన్ని ఇవాళ తెల్లవారు జామున బంధువులకు అప్పగించారు. మృతదేహం అందగానే వెంటనే బంధువులు అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా ఈ నెల 17న వాహనాల దొంగతనం కేసులో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా తరిగబడిన రియాజ్.. సీసీఎస్ పోలీస్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయాడు. ఆతర్వాత పోలీసులకు చిక్కిన రియాజ్ ఆసుపత్రిలోని ఖైదీల వార్డులో చికిత్సపొందుతూ నిన్న తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానిస్టేబుల్ దగ్గర వెపన్ లాక్కుని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడు. దీంతో ఆత్మరక్షణలో భాగంగా కాల్పుల జరపగా ఈ ఘటనలో రియాజ్ చనిపోయారు.

**రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి:**

మరోవైపు రియాజ్ ఎన్ కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మానవ హక్కుల వేదిక డిమామండ్ చేసింది. ఈ ఎన్‌కౌంటర్‌ను హైకోర్టు, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా, వారికి శిక్ష పడేలా చేయాలని, ఎన్ కౌంటర్ లో పాల్గొన్న పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి వారిపై హత్యా నేరం మోపాలని డిమాండ్ చేశారు.

# ఏపీ పోలీసులంటే ఒక బ్రాండ్.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

మొబైల్ పేజీ ఈరోజు

మీరు చేసేది కేవలం ఉద్యోగం కాదు.. మీరు చేసేది నిస్వార్థ సేవ అని సీఎం పేర్కొన్నారు సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై కచ్చితంగా ఉంటాను. పెట్టుబడులు పెట్టే వారు తమ పెట్టుబడులకు రక్షణ కోరుకుంటారు. పెట్టుబడులు పెడితే ఇబ్బంది ఉండదన్న నమ్మకం ఉంది కాబట్టే గూగుల్ సంస్థ వచ్చింది. 5 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడి వచ్చింది. ఏఐ డేటా విశాఖకు వచ్చింది.

ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్..

ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్ అని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం ను అణిచివేయడంలో మీరు ఎంతో పేరు తెచ్చుకున్నారు. విధుల కోసం కుటుంబాలు వదిలి వస్తున్న మీకు, సంతోషాలను త్యాగం చేస్తున్న మీ కుటుంబాలకు సీఎం నమస్కారాలు చెబుతున్నాను. నేరాల తీరు మారుతోంది క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. మరి వారి ఆటకట్టించాలంటే మీరు మరింత అప్ డేటెడ్ వెర్షన్ తో ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సిసి టీవీ కెమేరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్, గూగుల్ టేకవుట్లు.. ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. అప్పుడు ఎటువంటి నేరస్తుడిని అయినా పట్టుకోవచ్చు.

ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకోవచ్చు. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు.. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్రచందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. నేరస్తులు ఇంటెలిజెంట్ క్రైస్ చేస్తున్నారని పోలీసులపై సీఎం ప్రశంసలు కురిపించారు. అలాగే, కొంత మంది మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం రౌడీయిజం చేసి ముఠాలుగా మారారు. పోలీస్ అంటే సమర్థవంతంగా ఉండాలి.. పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి.

శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు..

శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. ఓ దొంగ, ఓ డెకాయిట్ ఏదోక ప్రాంతానికే పరిమితమవుతారు. కానీ రాజకీయ ముసుగులో చేసే నేరాలతో సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్టుగా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే విధంగా ప్రయత్నం చేశారు.. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయటపెట్టగలిగాం. జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహాన్ని వాళ్లే తగులపెట్టి ప్రభుత్వం పై నెపాన్ని నెట్టారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని ఆందోళనలు చేశారు.. కానీ వాస్తవాలను బయట పెట్టి కుట్రను ఛేధించాం. మద్యం విషయంలోనూ ఇదే తరహా కుట్రలు పన్నుతున్నారు.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

అలాంటి వారి పై కఠిన చర్యలుంటాయ్..

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ.. వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే ఏదీ ముఖ్యం కాదని సీఎం సూచించారు. అసభ్యకరమైన పోస్టుల పై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుందని సీఎం అన్నారు.

# ఇష్టం ఉన్నా లేకున్నా ఫాలో కావాల్సిందే..

## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి మంత్రి జూపల్లి కౌంటర్!

మొబైల్ పేజీ ఈరోజు

మునుగోడు ఎమ్మెల్యే కామెంట్స్‌ను పలువురు వ్యాపారులు.. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'స్టేట్ మొత్తం ఒకటే మద్యం పాలసీ ఉంటుంది. నియోజకవర్గానికి ఒక్కో తీరుగా ఉండదు. ఒక్కో లీడర్‌కు ఒక్కో ఆలోచన ఉండొచ్చు. కానీ చట్టం అందుకు ఒప్పుకోదు. ఇష్టం ఉన్నా లేకున్నా అందరూ ఫాలో కావాల్సిందే' అని కామెంట్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది.

మంత్రి పదవి రాలేదని అక్కసు?

మంత్రి పదవి రాలేదనే అక్కసుతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి. లిక్కర్ విక్రయాలపై ఆయన రూల్స్ పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని, వ్యాపారుల్లో అయోమయం నెలకొందని రిపోర్టులో వివరించినట్లు తెలిసింది. అలాగే ఆయన కొంత కాలంగా చేస్తోన్న కామెంట్స్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్నట్లు విమర్శలున్నాయి. ఈ మధ్య బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చి తనకు ఇవ్వకపోవడం సరికాదని రాజగోపాల్ రెడ్డి తనలో ఉన్న అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన తనను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అంతకంటే ముందు కొన్ని సార్లు సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై పరోక్ష విమర్శలు చేశారు. రాజగోపాల్‌రెడ్డి వ్యవహార శైలీపై అధిష్టానానికి పూర్తి నివేదిక పంపినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# అన్నదానం మహాదానం

## కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెబోయిన



**ఖమ్మం బ్యూరో, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానమని ఓ బి సి ఎల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రభాత్ టాకీస్ దగ్గరలో గల భక్త ఆంజనేయ హనుమాన్ మందిరం వద్ద హనుమాన్ అన్న ప్రసాద వితరణ భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జరిగిన మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు అని తెలియజేయుచున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ హనుమాన్ అన్నప్రసాద వితరణ భక్త బృందం నెల నెల అమావాస్య రోజున అమావాస్య అన్న ప్రసాదం జరుపుటకు నిర్ణయించి ఈ రోజున మహా అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా



పిలవటం ఎంతో సంతోషంగా ఉందని భక్త బృందానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ పూజారి గట్టు హరీష్, హనుమాన్ మహా అన్నప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు నోముల శ్రీనివాసరావు, పంతంగి అశోక్, ఎం భాస్కర్, అశోక్, రేణుక 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షులు ఎస్కే ఖాజా, ఏరువా కృష్ణమూర్తి, టిప్ టాప్ శ్రీనివాసరావు, గోజే వీరన్న, కూతురు రమేష్, గుజ్జరు శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం ను కలిసిన కిలారు మనోహర్ బాబు

**చింతకాని, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** చింతకాని గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చెయ్యాలని కోరారు. మంగళవారం నాడు ప్రగతి భవన్ లో చింతకాని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్ బాబు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మరియు ఆర్థిక శాఖ మంత్రి



మల్లు భట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చింతకాని మండల కేంద్రంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మల్లు భట్టి విక్రమార్క కు తెలియ జేశారు అలాగే చింతకాని గ్రామంలో కొన్ని చోట్ల విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు అలాగే చింతకాని నల్ల చెరువు పెద్ద తూము మరమత్తులు, కాలువ పూడిక పనులు చేపట్టాలని కోరారు రైతుల ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండల కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## ఎంపీ వద్దిరాజు నివాసంలో దీపావళి వెలుగులు



**హైదరాబాద్ బ్యూరో, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం విద్యుత్ దీపాలతో వెలిగింది.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ కుమారులు నిఖిల్ చంద్ర, నాగరాజు, కోడలు డాక్టర్ అర్చిత, మనవళ్లు, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని కుమారులు సనవ్,సౌరవ్, వద్దిరాజు సమర్థ్, మనుమరాలు వద్దిరాజు సహస్రికలతో కలిసి కాకర వత్తులు, చిచ్చుబుడ్లు, విష్ణు చక్రాలు, టపాకాయలు కాల్చుతూ ఆనందోత్సవాల మధ్య వెలుగుల వేడుకను



ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# 'తేమ' పేరిట కోత విధిస్తే సహించం... మంత్రి పొంగులేటి



**తిరుమలాయపాలెం, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తేమ శాతం పేరుతోగానీ, తరుగు పేరిట గానీ రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టి మద్దతు ధరలో కోత విధిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులను, మిల్లు యజమానులను హెచ్చరించారు. తిరుమలాయపాలెం మండలం గోల్ తండా గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో పాలేరు నియోజకవర్గంలో ప్రారంభమైన మొట్టమొదటి సీసీఐ కేంద్రం ఇదేనని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

**మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో పోరాటం**

ప్రస్తుత సీజన్‌లో అతి భారీ వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్రస్తుత మద్దతు ధర రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని ఉద్ఘాటించారు. అందుకే, పత్తి ధరను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాబోయే పార్లమెంటు సెషన్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ, పత్తికి మద్దతు ధర పెంపుపై తప్పకుండా చర్చను లేవదీసి, రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**అన్యాయం జరిగితే కఠిన చర్యలే**

రైతులు తమ పత్తిని ఎలాంటి ఆందోళన లేకుండా అమ్ముకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. ప్రతి సీసీఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను, ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రైతులకు అన్యాయం చేయాలని చూసే వారిపై ఈ కమిటీ తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్దకే వెళ్లి తేమ శాతాన్ని పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి వద్దే ఆన్ లైన్‌లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు,



జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కూసుమంచి, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలోమంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు రూ. 3 కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు.నేలపట్ల గ్రామంలో రూ. 34 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి రూ. 5 లక్షలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ. 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో రూ. 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ. 46 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ. 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో



కూడా అర్హుడైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన ప్రముఖులు తోట గణేష్, భీమిశెట్టి రాము, పెద్దిరెడ్డి పురుషోత్తం, తోట నానీ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు. సత్తుపల్లి మునిసిపల్ కార్యాలయం సమీపాన తాము నెలకొల్పిన స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు 7 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం నవంబర్ 2వతేదీ ఉదయం జరుగుతుందని, దీనికి గౌరవ అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**హైదరాబాద్ బ్యూరో, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ఆయన సతీమణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్ పర్సన్ శాంత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసి తమ కుమార్తె పెళ్లికి రావలసిందిగా ఆహ్వానించారు. వారి కనిష్ఠ పుత్రిక విజయలక్ష్మి పెళ్లి తోట ఆంజనేయులు-రమారాణి దంపతుల ప్రథమ పుత్రుడు



సాయిరాంతో నవంబర్ 7వతేదీ ఉదయం 10:30 గంటలకు తొర్రూరులోని వరంగల్-ఖమ్మం రోడ్డులో పాల కేంద్రం సమీపాన ఉన్న రమా ఉపేందర్ గార్డెన్స్ లో జరుగుతుంది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను సీతారాములు-శాంత దంపతులు మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి పెళ్లి పత్రికను అందజేశారు.

# సంఘటితమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం

## మున్నూరుకాపులకు ఎంపీ వద్దిరాజు పిలుపు



**హైదరాబాద్ బ్యూరో,, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** రేవంత్ రెడ్డి పాలనలో మున్నూరుకాపులు, బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు నుంచే మున్నూరుకాపులు, బీసీలకు కాంగ్రెస్ తీరని ద్రోహం మొదలుపెట్టిందన్నారు. ఆ పార్టీ కేవలం 19మంది బీసీలకు మాత్రమే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మాగంటి సునీతను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ షేక్ పేట సీతానగర్ లో మున్నూరుకాపు ప్రముఖులతో ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజ్ శ్రవణ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ముఠా జయసింహలతో మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, గత ఎన్నికలలో కాంగ్రెస్ 3గురు మున్నూరుకాపులకు మాత్రమే టిక్కెట్లిస్తే,ఆది శ్రీనివాస్ ఒక్కరే గెలవడం జరిగిందన్నారు. మంత్రివర్గంలో మున్నూరుకాపు, యాదవ, కుర్మ, ముస్లిం, లంబాడలకు చోటివ్వకపోవడం విచారకరమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని ఎంపీ రవిచంద్ర వాపోయారు. కులగణన సందర్భంగా 30 లక్షల మంది బీసీలను ఈ సర్కార్ చంపేసిందని,ఇందులో సగం మంది మన మున్నూరు కాపులు ఏ ఉండడం శోచనీయమన్నారు. కేసీఆర్ పాలనలో మున్నూరుకాపు సముచిత గౌరవం దక్కిందని, తనతో పాటు కేకే,డీఎస్ గార్లను పెద్దల సభ రాజ్యసభకు పంపారని, బండా ప్రకాష్, బడుగుల లింగయ్య యాదవ్ లు కూడా రాజ్యసభ సభ్యులుగా సేవలందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. మధుసూదనాచారిని స్పీకర్ గా, స్వామి గౌడ్ ను కౌన్సిల్ ఛైర్మన్ గా నియమించారని, జోగు రామన్న, కమలాకర్ గార్లను కేబినెట్ లోకి తీసుకున్నారని బొంతు రాంమోహన్, విజయలక్ష్మిలను మేయర్లను చేసి గౌరవించారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. ఈ విధంగా చెప్పుకుంటేపోతే కేసీఆర్ ఆరుగురిని ఎమ్మెల్సీలను చేశారని తెలిపారు. బీసీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు 300 మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో గురుకులాలు పెట్టారని, విదేశాలలో చదువుకునే వారికి 20లక్షలు ఉచితంగా అందజేశారని వివరించారు. రేవంత్ రెడ్డి 42% రిజర్వేషన్స్ ఇస్తానని నమ్మించి బీసీల ఓట్లు దండుకుని, ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మనమందరం మరింత సంఘటితమై పార్టీని బలోపేతం చేస్తూ ఏకపక్షంగా బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు ఓట్లేసి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి గట్టిగా బుద్ధి చెబుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు ప్రముఖులు వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్, తోట వేణుగోపాల్ రావు, మహేష్, అరుణ్, చంద్రయ్య, ప్రవీణ్, వినోద్, రమేష్, రమణారావు, మదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.



# వనభోజనానికి రండి సార్..

### ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి



**హైదరాబాద్ బ్యూరో, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రముఖులు ఎన్.నరేంద్ర బాబు, వై.మల్లికార్జున రావు, వై.ప్రవీణ్ కుమార్, నాగ మోహనరావు మంగళవారం కలిసి తాము జరిపే వనభోజన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు. కార్తీక మాసం సందర్భంగా బీహేచ్ఇఎల్ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 26వతేదీన సేవాసమితి ఆధ్వర్యాన 59వ వనభోజన మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎంపీ రవిచంద్రకు వారు వివరించారు. ఈ మహోత్సవానికి పటాన్ చెరు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు, ఆ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాపులు, బలిజలు, మున్నూరు కాపులు, ఒంటరి, తెలగ, తూర్పు కాపులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.

## ప్రజల రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలను స్మరించుకుందాం-ఏఎస్పీ చిత్తరంజన్



ఆసిఫాబాద్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్): జిల్లా ఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ చిత్తరంజన్,, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, పోలీస్ ఉన్నతాధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో ఏఎస్పీ, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను పలకరించి వారి సేవలను స్మరించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ చిత్తరంజన్, మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటాం అని ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ వీరుల త్యాగం మరువలేనిది. పోలీసులు ఎండనక, వాననక ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. వారి సేవలను గుర్తుచేసుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు.కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్ దేశవ్యాప్తంగా వీరమరణం పొందిన పోలీసుల పేర్లను చదివి వినిపించారు. ఏఎస్పీ, డీఎస్పీతో పాటు అధికారులు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు అర్పించి, శోక శస్త్ర నిర్వహించి, రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయశంకర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఆర్ఐ ఎం.టి.ఓ అంజన్న, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, జిల్లాలోని సీఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ ను కలిసిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షుడు గొర్రె మహేందర్



*హనుమకొండ, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):* హన్మకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లాకు విచ్చేసినటువంటి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపాకల సారయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు గడిపి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు భరోసానిస్తున్న సంస్థ



**కమలాపూర్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో గత 6 నెలలు నుండి మర్రిపల్లి గూడెం, జుజునూరు ల లో ఎవరు మరణించినా వారి కుటుంబానికి భరోసా అందించాలనే ఉద్దేశ్యం తో మానవ సేవే మాధవ సేవ స్వచ్ఛంద సంస్థ ద్వారా 50 కిలోల బియ్యం చొప్పున వారి కుటుంబాలకు అందివ్వడం జరుగుతుందని, ఈ స్వచ్ఛంద సంస్థలో 40 మంది సభ్యులు ఉన్నారని, వారి అందరి సహకారంతో మృతుల కుటుంబాలకు 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని,ఈ రోజు ఇనుగాల లచ్చుమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవసేవే మాధవసేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చనిపోయి మూడు రోజులైనా.. తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు చేయని కుమారులు!



**పల్నాడు , 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లాలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. యడ్లపాడు మండలం పాత సొలసలో తండ్రి చనిపోయి మూడు రోజులైనా.. మృతదేహానికి కుమారులు అంత్యక్రియలు చేయలేదు. ఆస్తి పంపకాల నేపథ్యంలో కుమారులు, కుమార్తెల మధ్య తలెత్తిన వివాదం తలెత్తడంతో.. తండ్రి మృతదేహం ఇంటిముందే ఉంది. వర్షం వచ్చినా, ఎండా కొడుతున్నా కూడా మృతదేహం పాడె మీద అలానే ఉంది. అయినా కూడా కన్నబిడ్డల హృదయం కరగలేదు. ఈ ఘటనతో బంధువులు, గ్రామస్తులు వారిపై మండిపడుతున్నారు.

పాత సొలసలో గువ్వల పెద్ద ఆంజనేయులు (80) మూడు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఆస్తి పంపకాల నేపథ్యంలో కుమారులు, కుమార్తెల మధ్య వివాదం తెలెత్తింది. దాంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇద్దరు కుమారులు నిరాకరించారు. మూడు రోజుల పాటు ఇంటి ముందే ఆంజనేయులు మృతదేహం ఉంది. బంధువులు, గ్రామస్తులు ఎంత చెప్పినా వారు వినలేదు. దహన సంస్కారాలు అయ్యాక మాట్లాడుకుందాం అని చెప్పినా ససేమిరా అన్నారు. విషయం తెలిసిన పోలీసులు ఆంజనేయులు మృతదేహం వద్దకు వచ్చారు. పోలీసుల జోక్యంతో కుటుంబ సభ్యులు ఆంజనేయులుకు అంత్యక్రియలు నిర్వహించారు.

## మర్రిపల్లిగూడెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**కమలాపూర్, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో మర్రిపల్లిగూడెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమము సోమవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, ఫైనల్ మ్యాచ్ లో బూరుగుపేట మరియు ఉప్పల్ గ్రామాల తలపడ్డాయి. హోరాహోరి పోరులో బూరుగుపేట జట్టు విజేతగా నిలిచిందని. ఈ టోర్నమెంట్ లో ప్రథమ, ద్వితీయ విజేతలకు కమలాపూర్ ఎస్సై మధు చేతుల మీదుగా అందజేశామని, ప్రథమ బహుమతి విజేతలకు 10,116 రూపాయలను, ద్వితీయ బహుమతి విజేతలకు 5016 రూపాయలను మరియు షీల్డ్ లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు, నాయకులు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వహకులు మాట్లాడుతూ టోర్నీలో అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న అన్ని గ్రామాల ప్రజలకు అదే విధంగా టర్నీకి సహకరించిన దాతలకు మరియు టోర్నీ నిర్వహణ కోసం గత 4 రోజులు నుండి కష్టపడి పని చేసిన మర్రిపల్లిగూడెం గ్రామ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తు రాబోయే రోజుల్లో మరింత గొప్పగా మీ అందరి సహాయ సహకారాలతో ఇలాంటి టోర్నీలు నిర్వహించుకోవాలని తెలియజేశారు.

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 21 అక్టోబర్ (కెరటం న్యూస్):** విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డి సి పి కరుణాకర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని, చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని చేయాలని, పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి సి పి (అడ్మిన్) శ్రీనివాస్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సి పి ఓ, స్పెషల్ పార్టీ, ఏ. ఆర్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.